బార్ అసోసియేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

కోరుట్ల, ఏప్రిల్ 1: పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికల కోసం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు ముబీన్‌పాషా, మచ్చ వెంకట రమణమూర్తి, సంఘ విజయ్‌సాయి మాట్లాడుతూ, అసోసియేషన్ ఎన్నికల కోసం ఈ నెల 2, 3 తేదీల్లో నామినేషన్‌ల స్వీకరణ, 7న నామినేషన్ల విత్‌డ్రా, 11న ఎన్నికల నిర్వహణ ఉంటుందని తెలిపారు. న్యాయవాదులు సహకరించాలని వారు కోరారు.

సాధారణ ప్రసవాలను పెంచాలి

- జిల్లా మాతాశిశు సంక్షేమశాఖ అధికారి జైపాల్‌రెడ్డి

వివరాలు తెలుసుకుంటున్న జిల్లా అధికారి జైపాల్‌రెడ్డి

సారంగాపూర్, ఏప్రిల్ 1: ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా మాతాశిశు సంక్షే అధికారి ముస్కు జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సాధారణ ప్రసవాలపై దృష్టిసారించాలని అవగాహన కల్పించారు. అనంతరం బీర్‌పూర్‌లోని పల్లె దవఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ఇక్కడ మండల వైద్యాధికారి రాధ, సీహెచ్‌వో కుద్దూస్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఉన్నారు.

కేక్ కోసి.. స్వీట్లు పంచి..

పెగడపల్లి, ఏప్రిల్ 1: మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆయంలో స్వామివారికి పల్లకీ సేవ నిర్వహించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.

వృథాగా 'భగీరథ' జలాలు

బుగ్గారంలో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

ధర్మపురి, ఏప్రిల్ 1: బుగ్గారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. బీఆర్ఎస్ హయాంలో మండల కేంద్రం లో 16 కిలీమీటర్ల మేర మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మించి దాదాపు వెయ్యి ఇండ్ల పైగా కుళాయిలు బిగించి నిత్యం మిషన్ భగీరథ రక్షిత మంచినీటిని సరాఫరా చేస్తున్నారు. మండల కేంద్రంలో సుమారు 7వేల జనాభా నివసిస్తుండగా ప్రతిరోజూ 0.24(240 కిలో లీటర్లు) ఎంఎల్‌డీల నీరు సరాఫరా చేయాల్సి ఉంటుంది. సరిపడా నీరు డబ్బా గ్రిడ్ నుంచి రావడంతో నీటి లభ్యత మేరకు నీటిని సరాఫరా చేస్తున్నారు. ఇంతకాలం మిషన్ భగీరథ నీటితో పాటు గ్రామస్తులు బోరు బావుల్లో నీటిని వినియోగించుకుంటూ వెల్లదీశారు. ఇప్పటి వరకు బాగానే ఉన్నప్పటికీ.. ఈ వేసవి తాపానికి బోరు బావుల్లో నీరు అడుగంటిపోయాయి. దాదాపుగా నీటి ఇబ్బందులు మొదలయ్యాయి. ఇప్పుడు మిషన్ భగీరథ నీరు మాత్రమే దిక్కు అయింది. ఇలాంటి పరిస్థితుల్లో మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట కొన్ని రోజులుగా భగీరథ పైప్‌లైన్ పగిలి నీరు వృథా గా పోతూ ఉండడం, పక్కనే మురుగుకాలువ ఉండడంతో సరాఫరా అయ్యే నీరుకూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. బుగ్గారంతో పాటు గోపులాపూర్, మద్దునూర్ గ్రామాల్లో సైతం మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీలు ఉన్నచోట పైప్‌లైన్‌కు మరమత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

విగ్రహ తొలగింపు ఆలోచనను విరమించుకోవాలి

కోరుట్ల, ఏప్రిల్ 1: పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం పక్కన తీన్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాలన్న ఆలోచన సరికాదని ఆల్‌ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడమంటే అన్నివర్గాల ప్రజలను అవమానించడమేనన్నారు. ఇక్కడ ఆల్‌ఇండియా అంబేద్కర్ రాష్ట్ర సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నర్సయ్య, రాస భూమయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య, బలిజ సంతోష్‌కుమార్, సామర్ల వేణుగోపాల్, సిరికొండ రాములు ఉన్నారు.

అనాథ చిన్నారులకు విరాళం

జగిత్యాల టవర్ సర్కిల్, ఏప్రిల్ 1: కోరుట్ల మండలం ఐలాపూర్‌కు చెందిన అనాథ పిల్లలు దీప్తి, సుశీల చదువు కోసం జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు సూరజ్ శివశంకర్ తన తల్లిదండ్రులు, తాతల జ్ఞాపకార్థం రూ.5వేలు అందించారు. అలాగే ఇబ్రహీంపట్నం మండల్ వర్షకొండకు చెందిన మండే చిన్న ముత్తయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి శివశంకర్ రూ.5వేలు అందించారు. ఇక్కడ బాధిత కుటుంబ సభ్యులు గంగ నర్సయ్య, లక్ష్మి గంగు, యాదన్న, ఎనుగంటి ప్రసాద్, దుబ్బ దేవేందర్, తదితరులు ఉన్నారు.

జాయింట్ ట్రెజరర్‌గా సురేందర్

మేడిపల్లి, ఏప్రిల్ 1: భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన కటుకం సురేందర్ అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ జా యింట్ ట్రెజరర్‌గా ఎన్నికైనట్లు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ అలై శరవణన్ మంగళవారం తెలిపారు. సురేందర్‌కు అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ అలై బాల గంగాధరశాస్త్రి, క్లబ్ ప్రతినిధులు కటుకం రాజేంద్రప్రసాద్, బండ్ల గజానందం, కటుకం రాజశేఖర్, నాగేశ్వర్‌రావు, పాటిల్ ధరందీప్, బెల్లాల ఎల్లారెడ్డి, గోనె శ్రీహరి, మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలిపారు.

హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా జగిత్యాల వాసి

రాజేశ్వర్‌రెడ్డి

రాయికల్, ఏప్రిల్ 1: వెన్నంపల్లికు చెందిన గడ్డం రాజేశ్వర్‌రెడ్డి ఇటీవల జరిగిన తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్ని కల్లో ఉపాధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. హైకోర్టులో ప్రాక్టిస్ చేస్తున్న రాజేశ్వర్‌రెడ్డి ఉపాధ్యక్షుడిగా ఎంపిక కావడంపై జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

గంజాయి విక్రేత అరెస్ట్

జగిత్యాల రూరల్, ఏప్రిల్1: అంతర్గాం గ్రామంలో గంజాయి విక్రేయిస్తున్నారనే సమాచారం మేరకు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగశెట్టి స్వామి అలియాస్ సన్నీ వద్ద గ్రామంలో 130గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ రమేశ్, కానిస్టేబుల్ వినోద్‌కుమార్, రమేశ్ ఉన్నారు.

హెచ్‌సీయూ భూములు విక్రయించొద్దు

- ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం
- సీపీఎం జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

జిల్లా కేంద్రంలో నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

జగిత్యాల, ఏప్రిల్ 1: హెచ్‌సీయూ భూములను వేలం వేయవద్దని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహిస్తుండగా, పోలీసులు అడ్డుకోని వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం సీపీఎం ఆధ్వర్యంలో హెచ్‌సీయూ గేటు ఎదుట నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా పార్టీ నాయకులను అరెస్ట్ చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, వ్యతిరేకించాలన్నారు. 400ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి నాయక్, ఎంఏ దరి, వినోద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ ఉన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

నినాదాలు చేస్తున్న నాయకులు

జగిత్యాల, ఏప్రిల్ 1: భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, 11ఏండ్లుగా భూమి పూజతోనే సరిపెట్టుకోవడం సబబుకాదని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో మంగళవారం జరిగిన మాదిగ సంఘాల సమావేశంలో పేట భాస్కర్ మాట్లాడారు. ఈ నెల 5న దేశ వ్యాప్తంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని విగ్రహం నెలకొల్పాలని చూడాలన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఇక్కడ జిల్లా నాయకులు, జయంతోత్సవాల కమిటీ ప్రతినిధులు నక్క విజయ్, బొల్లి శేఖర్, బెజ్జెంకి సతీష్, బంగారు దీపక్, దుమాల రాజ్‌కుమార్, బొనగిరి దేవయ్య, బొల్లే గంగారాం, బొల్లంపల్లి సంపత్ కుమార్, కొంగర పవన్, గజ్జెల రాజు, నక్క రమేశ్, ముదిగం రాజేందర్, దాసరి సతీష్, బొనగిరి నారాయణ, పూడురి శోభన్, మాజీ ఎంపీపీలు దర రమేశ్ బాబు, మకిలే ఇజ్రాయిల్, నాయకులు ఎస్ రాజయ్య, బీ రాజ్‌కుమార్, నక్క గంగాధర్, దుమాల గంగారాం, బడుగు రాజేందర్, సంగెపు ముత్తు పాల్గొన్నారు.

'రాజీవ్ యువవికాసం'కు గడువు పొడిగింపు

కోరుట్ల/ సారంగాపూర్/మెట్‌పల్లి రూరల్/కథలాపూర్/కొడిమ్యాల/మేడిపల్లి, ఏప్రిల్ 1: రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువును ఈ నెల 14వరకు పొడిగించినట్లు ఆయా మండలాల ఎంపీడీలు రామకృష్ణ, చౌడారపు గంగాధర్, మహేశ్వర్‌రెడ్డి, శంకర్, స్వరూప, పద్మావతి, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ₹50వేల రుణం వరకు వందశాతం సబ్సిడీ, ₹లక్ష లోపు రుణానికి 90శాతం మాఫీ, ₹2లక్షల లోపు రుణానికి 80శాతం, ₹4లక్షలలోపు రుణానికి 70 శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసిన తర్వాత సదరు పత్రాలను ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

ఎడ్లబండ్ల పోటీలు ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్, నాయకులు

చిల్వకోడూర్‌లో ఎడ్లబండ్ల పోటీలు

గొల్లపల్లి, ఏప్రిల్ 1: చిల్వకోడూర్‌లో ఉగాదిని పురస్కరించుకుని శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించారు. దొనకొండ సుధీర్ (శెకల్),క్యాతం జితేందర్ (జగదేవ్‌పేట్), గుండు మల్లన్న (తిర్మలాపూర్)కు బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ ఆలయ చైర్మన్ తిరుపతిగౌడ్, వైస్ చైర్మన్ కొమురయ్య, నాయకులు కనకయ్య, రాజేందర్, అంజాద్, శ్రీనివాస్, కొమురయ్య ఉన్నారు.

నూతన కార్యవర్గానికి సన్మానం

మెట్‌పల్లి, ఏప్రిల్ 1: మెట్‌పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పూదరి సుధాకర్ గౌడ్, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్‌ను కాంగ్రెస్ నేత, హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరం మంగళవారం సన్మానించారు. ఇక్కడ నేతలు రాజయ్య, ఎర్రోళ్ల హన్మాండ్లు, సత్యనారాయణగౌడ్, చిన్నయ్య గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, ప్రణయ్‌గౌడ్ ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి విరాళం

పెగడపల్లి, ఏప్రిల్ 1: ఐతుపల్లిలో మతసామరస్యం వెల్లువిరిసింది. మండల పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ జానీపాషా, ఆయన కొడుకు అజారుద్దీన్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి మంగళవారం రూ.5వేల విరాళం అందజేశారు.

సారంగాపూర్, ఏప్రిల్ 1: రేచపల్లిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద రేకుల షెడ్డు ఏర్పాటుకు ఆయా కులసంఘాలు, యువత విరాళాలు అందజేశారు. సహకారం అందించినందుకు వారికి దీక్షాపరులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఆపరేషన్‌కు భయపడి వృద్ధురాలి ఆత్మహత్య

గొల్లపల్లి, ఏప్రిల్ 1: వైద్య చికిత్సలో భాగంగా ఆపరేషన్ చేయించుకునేందుకు భయపడి ఓ వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. గోవింద్‌పల్లి గ్రామానికి చెందిన బింగి వెంకటమ్మ (75) కొన్ని సంవత్సరాలుగా థైరాయిడ్, షుగర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నది. ఆమెకు కడుపు నొప్పితో బాధపడుతుండగా వైద్య పరీక్షలు చేయించారు. దీంతో కడుపులో క్యాన్సర్ గడ్డ ఉందని, ఈ నెల 1న ఆపరేషన్ చేస్తానని వైద్యులు చెప్పారు. ఆపరేషన్‌కు భయపడిన వెంకటమ్మ గ్రామ శివారులోని కొలుపుల బుచ్చిమల్ల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వెంకటమ్మ కొడుకు వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

గొల్లపల్లిలో యువతి..

గొల్లపల్లి, ఏప్రిల్ 1: మండల కేంద్రానికి చెందిన ఎనగందుల జయంతి (25) సోమవారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. జయంతి డిగ్రీ వరకు చదివిన ఇంటివద్దనే ఉంటుంది. కొద్దిరోజులుగా కడుపు నొప్పి, ఆర్థిక ఇబ్బందులతో బాధపడున్నది. ఈ క్రమంలో జీవితంపై విరక్తితో కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. జయంతి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

అన్నా బాగున్నారా..
వ్యాపారాలు ఎట్లున్నాయి

- వ్యాపారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆత్మీయ పలుకరింపు

లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, ఏప్రిల్ 1: అన్నా బాగున్నారా...వ్యాపారాలు ఎలా సాగుతున్నాయి.. అంటూ కోరుట్ల ఎమ్మె ల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల వ్యాపారులను ఆత్మీయంగా పలుకరించారు. కోరుట్ల పట్టణంలోని గాంధీరోడ్డులో మంగళవారం రాత్రి పలువురు వ్యాపారులను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. వారి బాగోగులను తెలుసుకున్న ఎమ్మెల్యే కుశల ప్రశ్నలు వేశారు. ఎమ్మెల్యే సంజయ్ ఆకస్మికంగా తమ దుకాణానికి రావడంతో వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వ్యాపారులతో కలివిడిగా మాట్లాడిన తీరు అక్కడ ఉన్న వారిని కట్టిపడేసింది. సమస్యలు ఉంటే తన పర్సనల్‌గా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. పలువురు వ్యాపారులు ఎమ్మెల్యేకు ఆత్మీయ సత్కారం చేసి జ్ఞాపికలను అందించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్, గడ్డం మధు, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి ఉన్నారు.

పేదల వైద్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

పేద ప్రజల వైద్యానికి అండగా సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పట్టణ, పరిసర గ్రామాలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు రూ. 11.90లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అతిక్, భూపెల్లి నగేష్, ఎక్కల్‌దేవి నవీన్, గెల్లె గంగాధర్, సజ్జు తదితరులు ఉన్నారు.

కోరుట్లలో వ్యాపారుడితో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 1: జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లికి చెందిన దాసరి లచ్చన్నగౌడ్ ప్రమాదవశాత్తూ ఈత చెట్టుపై నుంచి పడి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. ఇక్కడ నేతలు దశరథం, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్, నారాయణ ఉన్నారు.

'అగ్నివీర్'కు ఎంపికైన యువకుడికి సన్మానం

యువకుడిని సన్మానిస్తున్న కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్

మెట్‌పల్లి, ఏప్రిల్1: అగ్నివీర్‌లో ఉద్యోగం సాధించిన మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల విద్యార్థి లోకిని ధనుష్‌ను కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మంగళవారం సన్మానించారు. ఆసక్తి ఉన్న యువకులు అగ్నివీర్‌లో ప్రవేశం కోసం ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ కేవీ సంతోష్, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా నవీన్‌కుమార్

నవీన్‌కుమార్

కథలాపూర్, ఏప్రిల్ 1: నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడిగా భూషణరావుపేట జడ్పీ హైస్కూల్ పీడీ వాసం నవీన్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపకుడు మంగంపెల్లి హుస్సేన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నవీన్‌కుమార్ పాఠశాలల్లో పీడీగా విధులు నిర్వర్తిస్తూనే తీరిక వేళల్లో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించేవారు. నవీన్‌కుమార్ నియామకంపై ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయ హర్షం వ్యక్తం చేశారు.

యాదవులకు రిజర్వేషన్ కల్పించాలి

సభ్యత్వ పత్రాలు అందిస్తున్న జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్

కథలాపూర్, ఏప్రిల్ 1: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు రిజర్వేషన్లు కల్పించేలా ప్రభుత్వం, రాజకీయ పార్టీలు చొరవ చూపాలని యాదవ సంఘం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు గానవేని మల్లేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం కలికోట గ్రామంలో యాదవ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాదవులంతా చైతన్యమై హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. గ్రామంలోని 56మంది సభ్యత్వ నమోదు చేయించుకున్నారన్నారు. ఇక్కడ మండల బాధ్యులు మ్యాదరవేని రామాంజనేయులు, రాచర్ల రవి, కల్లూరి రమేశ్, మార్కం రాజేశం, గంగుల రాజేందర్, మల్లేశ్, గంగాధర్, తదితరులు ఉన్నారు.

ఆక్రమణకు గురైన భూమిని అప్పగించాలి

మారుతీనగర్, ఏప్రిల్ 1: ఆక్రమణకు గురైన భూమిని సిక్కు సమాజానికి అప్పగించాలని సిక్కుసేవా సమితి మెట్‌పల్లి సభ్యులు మెట్‌పల్లి సీఐ అనిల్‌కుమార్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. మెట్‌పల్లి నగర శివారు అమ్మక్కపేట అర్బన్‌కాలనీ (రత్నాలబాగ్)లో సిక్కు సమాజానికి చెందిన వారికి 2005లో 30 ఇండ్లు కేటాయించారని, దీనికి అనుకొని ఉన్న సుమారు 12గుంటల భూమి గురుద్వార్‌కు ఇచ్చారని, అప్పటి నుంచి మా ఆధీనంలో 20సంత్సరాలుగా ప్రతి నెల సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. ఈ స్థలంలో కొందరు కాలనీకి చెందినవారు కబ్జా చేసి హద్దులు ఏర్పాటు చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమిలో ఉన్న బావిని కబ్జా చేశారన్నారు. వారం క్రితం ఈ విషయం సిక్కు సమాజ ప్రతినిధులు కలెక్టర్, మెట్‌పల్లి ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గజంరాజు, వీహెచ్‌పీ నాయకులు పోహార్ తుక్కారాం, అరిగెల సత్యనారాయణ, రాజశేఖర్, ఉత్తేజ్, సిక్కు సేవా సమితి సభ్యులు ఆక్రమణకు గురైన స్థలాన్ని సందర్శించారు.

మాస్టర్ ప్లాన్‌తో నష్టం వాటిల్లదు

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

రాయికల్: లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 1: మాస్టర్‌ప్లాన్ ద్వారా రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లదని, అమృత్‌స్కీమ్‌లో వచ్చే మూడేండ్లలో ఇంటింటికీ తాగునీరు అందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మోతే రోడ్డులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రాజెక్ట్ 4,520 డబల్ బెడ్రూం ఇండ్లు, ఇందిరమ్మ కాలనీ కోసం మల్యాల మండలం నూకపల్లి, నర్సింగాపూర్ 188ఎకరాలను జగిత్యాల మున్సిపల్‌లో కలుపడం కోసం క్యాబినెట్, అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎస్‌కె కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో సర్వే పూర్తయిందని,₹350 కోట్ల పైగా నిధులతో అధికారులు డీపీఆర్‌లు సిద్ధం చేశారన్నారు. ప్రణాళిక ప్రకారం జగిత్యాల అభివృద్ధి, రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు.

సన్నబియ్యం పంపిణీ

జిల్లా కేంద్రంలోని 8వ వార్డు బుడగజంగాల కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీవో మధుసూదన్, సివిల్ సప్లైడీఎం జితేంద్రప్రసాద్, కమిషనర్ స్పందన, మున్సిపల్ మాజీ చైర్మన్లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్, నాయకులు క్యాదసు నాగయ్య, పద్మావతి పవన్, మల్లవ్వ తిరుమలయ్య, కుసరి అనిల్, కొలగని సత్యం, శ్రీనివాస్, దుమాల రాజ్ కుమార్, శరత్‌రావు, కోటేశ్వరరావు, శ్రీరామ్ భిక్షపతి, వెంకటేష్, శ్రీకాంత్, గట్టు రాజు, మార రవిశంకర్, రహీం, ఎల్‌జీ రమేశ్, గోపి, ఆవారి గంగాధర్, వొడ్నాల శ్రీనివాస్ భాస్కరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

రాయికల్, ఏప్రిల్ 1: పట్టణంలో సింగరేణి నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, మైతాపూర్‌లో ₹20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రారంభించారు. సీఆర్ఆర్ ఎన్సీ సబ్ ప్లాన్ నిధులు ₹4లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత గ్రామస్తులకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్